
సాక్షి
పల్నాడు
శుక్రవారం । 10 । ఫిబ్రవరి । 2023



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల): కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు గురువారం 2423 క్యూసెక్కులు విడుదల చేశారు. వీటిలో అత్యధికంగా కొమ్మమూరు కాల్వకు కేటాయించారు.



పులిచింతలలో 42 టీఎంసీలు

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 42.0787 టీఎంసీలు. ప్రాజెక్టు ఎగువ నుంచి 29607 క్యూసెక్కులు వచ్చి చేరుతుంది. దిగువకు 2200 వదులుతున్నారు.

కరోనా జీరో



గుంటూరు మెడికల్: జిల్లా వ్యాప్తంగా గురువారం కరోనా పాజిటివ్ కేసు ఒక్కటి కూడా నమోదు లేదు. జిల్లాలో ఎక్కడా కరోనా మరణాలు సంభవించలేదు.

న్యూస్‌రీల్

సివిల్ ఇంజనీరింగ్ నిరుద్యోగులకు శిక్షణ


నరసరావుపేట ఈస్ట్: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో సివిల్ ఇంజనీరింగ్ పూర్తిచేసిన నిరుద్యోగ యువతకు కోటప్పకొండ స్కిల్ కళాశాలలో ఉచిత శిక్షణ శిబిరం ఏర్పాటు చేసినట్టు డీఆర్‌డీఏ పథక సంచాలకుడు వై.హరిహరనాథ్ గురువారం తెలిపారు. శిబిరంలో నాలుగు నెలల పాటు ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పించి తగిన శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. శిక్షణకు హాజరైన నిరుద్యోగ యువతకు శిక్షణానంతరం ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగ కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆసక్తిగల నిరుద్యోగ యువత తమ విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్, కుల ధృవీకరణ, బ్యాంక్ ఖాతా పుస్తకం నకలుతో కోటప్పకొండ స్కిల్ కళాశాలలో వెంటనే సంప్రదించాలని తెలిపారు. వివరాలకు 9346890335 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

యార్డుకు 1,20,859 బస్తాల మిర్చి



కొరిటిపాడు (గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు గురువారం 1,20,859 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 1,16,426 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నెంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి రూ.23,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.7,000 నుంచి రూ.25,000 వరకు పలికింది. తాలు రకం మిర్చికి రూ.4,500 నుంచి రూ.12,500 వరకు ధర లభించింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 81,301 బస్తాలు మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

సాగర్ నీటిమట్టం వివరాలు



విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం గురువారం 560.60 అడుగుల వద్ద ఉంది. ఇది 233.8358 టీఎంసీలకు సమానంగా ఉంది. సాగర్ జలాశయం నుంచి కుడికాలువకి 10,350, ఎడమకాలువకు 8,629, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 20,311, ఎస్‌ఎల్‌బీసీకి 2,400, వరదకాలువకు 320 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 42,010 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి వచ్చే నీటి చేరిక పూర్తిగా నిలిచిపోయింది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 836.30 అడుగుల వద్ద ఉంది. ఇది 56.6894 టీఎంసీలకు సమానం.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

బాపట్ల: ప్రభుత్వం ఈనెల 17న నిర్వహిస్తున్న జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజయకృష్ణన్ సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో గురువారం నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్‌మేళా పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చీరాల మున్సిపల్ హైస్కూలులో నిర్వహిస్తున్న ఈ జాబ్‌మేళాలో 18 నుంచి 48 సంవత్సరాల వయస్సు కలిగిన నిరుద్యోగ యువతి, యువకులుఉపయోగించుకోవచ్చని తెలిపారు. బయోడేటా, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు పాస్‌పోర్టు ఫోటో ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు. వివరాలకు 8555901198, 9346280289ను సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి కె.రఘు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గంటా సుధాకర్, ఉపాధి కల్పన జూనియర్ ఎంప్లాయిమెంట్ అధికారి రమాదేవి వివిధ కంపెనీ అధికారులు పాల్గొన్నారు.

స్టాంపు విక్రేతలపై విచారణ

గుంటూరు వెస్ట్: నాన్ జ్యూడీషియల్ స్టాంపు పేపర్లు అధిక ధరలకు అమ్ముతున్న నేపథ్యంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, విజిలెన్స్ శాఖ రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో గుంటూరు జిల్లా అధికారులు కూడా వారం క్రితం ఒక ప్రత్యేక బృందాన్ని నియమించారు. వీరు జిల్లాలో స్టాంపు వెండార్లపై తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో పంది మంది స్టాంపు వెండార్లు రూ.10, 20, 50 నాన్ జ్యూడీషియల్ స్టాంపులకు రూ.10, రూ. 100 స్టాంపు పేపర్‌కు రూ.10 నుంచి రూ.20 అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఆధారాలతో సహా గుర్తించారు. ఈ క్రమంలో వీరిపై క్రమశిక్షణా చర్యలకు అధికారులు సిద్ధమవుతున్నారు.

జయ జయ మహాదేవ

శివరాత్రికి ముస్తాబవుతున్న కోటప్పకొండ

- రూ.23 కోట్లతో రహదారి విస్తరణ పనులు
- రూ.3.7 కోట్లతో ఆలయంలో వసతి, సౌకర్యాలు
- దేవాలయానికి నూతన రంగులు, అన్నదాన మండప నిర్మాణం
- మహాశివరాత్రి నాటికి భక్తులకు అందుబాటులోకి...

కోటివేల్పుల అండ కోటప్పకొండ. కొండమీద కొలువైన ఉన్న కోటయ్య స్వామికి ఏటా జరిపే మహాశివరాత్రి ఉత్సవానికి సర్వం సిద్ధం అవుతోంది. లక్షల సంఖ్యలో తరలివచ్చే భక్తులకు కావల్సిన సౌకర్యాలు, వసతులు, రవాణా, దర్శనం వంటి వాటిపై కొద్దిరోజులుగా యంత్రాంగం చేస్తున్న కసరత్తు ఒక కొలిక్కి వచ్చింది. త్రికూటాద్రిపై ఎక్కడ చూసినా పండుగ సందడి కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. –నరసరావుపేట రూరల్



కోటప్పకొండ ఆలయం



స్వాగత ద్వారానికి రంగులు వేస్తున్న దృశ్యం



కోటప్పకొండ - పమిడిమర్రు రహదారి...

ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. మహాశివ రాత్రి పర్వదినాన కోటప్పకొండలో నిర్వహించే తిరునాళ్లకు తరలివచ్చే లక్షలాది మంది యాత్రికులకు అందుబాటులోకి వచ్చేలా పనులు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా కొండకు వచ్చే రహదారుల విస్తరణపై ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ప్రాంగణంలో పనులు చేపట్టారు.

రహదారుల విస్తరణ

కోటప్పకొండ తిరునాళ్లకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది యాత్రికులు తరలివస్తారు. గత ఏడాది 20 లక్షల మంది వచ్చారని అధికారుల అంచనా. తిరునాళ్ల రోజు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ అధికారులకు సవాలుగా మారుతోంది. ఎన్ని చర్యలు తీసుకున్నా ప్రతి ఏడాది ట్రాఫిక్ జామ్‌తో ప్రజాప్రతినిధులు, భక్తులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని కొండకు వచ్చే ప్రధాన రహదారుల విస్తరణను చేపట్టారు. కోటప్పకొండ నుంచి నరసరావుపేట వరకు రూ.17 కోట్లతో రోడ్లను విస్తరిస్తున్నారు. యల్లమంద వద్ద బ్రిడ్జి పనులు మినహా మిగిలిన పనులు పూర్తయ్యాయి. అలాగే ట్రాఫిక్ దారి మళ్లింపునకు ఉపయోగపడేలా కోటప్పకొండ నుంచి పమిడిమర్రు–జెఎన్‌టీయు కళాశాల మీదగా వినుకొండను రూ.7 కోట్లతో విస్తరించే పనులు చేపట్టారు. ఈ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అయా పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

ఆలయ ఆవరణలో వసతులు

దర్శనానికి వచ్చే భక్తులకు ఆలయ ప్రాంగణంలో వసతులు, సౌకర్యాలు కల్పించేలా అధికారులు చర్యలు చేపట్టారు. ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకం కోసం అన్నదాన మండపాన్ని నిర్మిస్తున్నారు. చిలకలూరిపేటకు చెందిన స్వామి వారి భక్తుడు సుధీర్ ఇచ్చిన రూ.1.6 కోట్ల విరాళంతో ఈ మండప నిర్మాణం చేపట్టారు. భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు విశ్రాంత మందిరాన్ని రూ.47 లక్షలతో పూర్తిచేశారు. దర్శనానికి వచ్చే భక్తులకు వేసవిలో కూడా అసౌకర్యం కలగకుండా ప్రధాన ఆలయం చుట్టూ షెడ్ నిర్మాణం రూ.40 లక్షలతో జరుగుతోంది. టీటీడీ సహకారంతో నిర్మించిన వసతి గృహన్ని పూర్తిగా ఆధునీకరిస్తున్నారు. రూ.75 లక్షలతో చేపట్టిన పనులతో పాటు మిగిలిన అభివృద్ధి పనులు పూర్తికావడంతో ఈనెల 16వ తేదీన ఏకాదశి రోజున ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయానికి నూతన శోభను తీసుకువచ్చేలా రంగులు వేస్తున్నారు. గాలిగోపురం, స్వాగత ద్వారాలతో పాటు వినాయక విగ్రహం, ఘాట్‌రోడ్డులోని బ్రహ్మ, విష్ణు విగ్రహాలకు రంగులు వేసే పనులు పూర్తి అయ్యాయి.

కొండపై ప్రత్యేక దృష్టి



దాదాపు రూ.30 కోట్లతో కోటప్పకొండలో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నాం. రహదారుల విస్తరణను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని ప్రధాన రహదారుల విస్తరణ పనులు చేపట్టాం. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నాం. ఆలయంలో అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయి.


–డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే

15 నాటికి పనులు పూర్తి



కోటప్పకొండలో రూ.3.7 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టాం. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతి, దర్శనం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈనెల 16వ తేదీ ఏకాదశి రోజున అభివృద్ధి పనులు ఆరంభిస్తాం.

–వేమూరి గోపి, ఈవో కోటప్పకొండ



ప్రత్యేక ఆకర్షణగా త్రిముఖ శివలింగం

తిరుమల తరహాలో అభివృద్ధి చేస్తాం

- మంత్రి అంబటి రాంబాబు
- దేవరంపాడులో వెంకన్న స్వామికి పూజలు



మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

రాజుపాలెం: పల్నాటి తిరుమలగా భాసిల్లుతున్న నేతి వెంకన్న స్వామి ఆలయాన్ని తిరుమల తరహాలో అభివృద్ధి చేసేందుకు భక్తి శ్రద్ధలతో పనులు నిర్వహిస్తున్నామని జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. మండలంలోని దేవరంపాడు దేవస్థానం ఆలయ ప్రాంగణంలో మార్చి నెలలో పాల్గుణ మాసంలో జరుగనున్న తిరునాళ్ల వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి దేవస్థానం పాలక మండలి కమిటీ చైర్మన్ అంబటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి అంబటి మాట్లాడుతూ తిరునాళ్ల సమయంలో భక్తులు అధిక సంఖ్యలో వస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు పూర్తిస్థాయిలో వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. దేవదాయ శాఖ నుంచి మంజూరైన రూ.99 లక్షలతో నిర్మిస్తున్న ఆలయ మండప నిర్మాణం తిరుణాళ్ల సమయానికి అందిస్తామని భరోసా ఇచ్చారు. గతంతో పోలిస్తే ఈ ప్రభుత్వం హయాంలో ఆలయాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేశామని వివరించారు. అనుపాలెం సర్పంచ్ సానికొమ్ము వెంకటసుబ్బమ్మ శ్రీనివాసరెడ్డి ఆలయ అభివృద్ధికి రూ1,01,116 లు ఆలయ అభివృద్ధి కమిటీకి అందజేశారు.

ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ బాసు లింగారెడ్డి, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి చంద్రమౌళి, దేవరంపాడు సర్పంచ్ పత్తిపాటి దీనమ్మ కోటేశ్వరరావు, నకరికల్లు జెడ్పీటీసీ జూనెబోయిన హరీష్, సత్తెనపల్లి డీఎస్పీ ఆదినారాయణ, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, తహసీల్దారు నళిని, ఈవో గుర్రం శ్రీనివాసరెడ్డి, తోట మోహన్‌రావు పాల్గొన్నారు.



నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: తెనాలి మార్కెట్‌యార్డులో గురువారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.3,500, గరిష్ట ధర రూ.5,000, మోడల్ ధర రూ.4,200 వరకు పలికింది.

సమాజానికి మార్గం చూపేవి పుస్తకాలే

- గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్
- ఘనంగా పుస్తక మహోత్సవం ప్రారంభం
- తరలివచ్చిన సాహితీవేత్తలు



మధురాంతకం రాజారాం పుస్తకం ఆవిష్కరిస్తున్న ఇంతియాజ్ అహ్మద్, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, రామచంద్రమూర్తి, విజయ్‌కుమార్, నరేంద్ర తదితరులు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ):సమాజానికి మార్గం చూపేవి పుస్తకాలేనని రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. నూతన ఆలోచనలతో కూడిన ప్రపంచంలోకి మనిషిని తీసుకెళ్లే గొప్ప సాధనం పుస్తకమేనని తెలిపారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 33వ విజయవాడ పుస్తక మహోత్సవం ప్రారంభోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ జ్యోతి ప్రజ్వలన చేసి పుస్తక మహోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుస్తకాలు చదివేకొద్దీ జ్ఞానవంతులవుతారని చెప్పారు. పుస్తకం చదవటం మెదడకు వ్యాయామం వంటిదని తెలిపారు. మానసిక ఒత్తిడిని నివారించేందుకు పుస్తకాలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. పుస్తక మహోత్సవానికి సేవలందించిన రావిక్రింది రామస్వామి, సాహితీవేత్త గొల్లపూడి మారుతీరావు పేర్లను ప్రాంగణానికి, సాహితీవేదికకు పెట్టడం సంతోషదాయకమన్నారు.

విద్యా రంగంలో గొప్ప సంస్కరణలు...

విద్యా రంగంలో గొప్ప సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. 32 సంవత్సరాలుగా విజయవాడ పుస్తక మహోత్సవం అలరిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు చెందిన ప్రచురణకర్తలు ఇక్కడకు తరలిరావటం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యంగా గ్రంథాలయాల పటిష్టతకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. సచివాలయాలకు అనుసంధానంగా డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. నగరంలోని పాఠశాలల నుంచి ఎనిమిది, తొమ్మిది, పదో తరగతి, జూనియర్ కళాశాలల నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులు తప్పనిసరిగా పుస్తక మహోత్సవాన్ని తిలకించే విధంగా ఆదేశాలు జారీ చేస్తామన్నారు.

పుస్తకానికి ఆదరణ తగ్గలేదు...

ఎన్ని మాధ్యమాలు వచ్చినా పుస్తకానికి ఆదరణ తగ్గలేదని తెలుగు, సంస్కృత అకాడమీ అధ్యక్షురాలు నందమూరి లక్ష్మీపార్వతి, రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయబాబు అన్నారు. తెలుగు రచయితలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. పుస్తకాలతో సామాజిక వికాసం సాధ్యమవుతుందని తెలిపారు.

తొలుత విశ్రాంత అధ్యాపకుడు వి.సుందరరావు స్వాతంత్ర్య సంగ్రామ యోధుల చరిత్రను తెలియజేసే విధంగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను గవర్నర్ తిలకించారు. జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్‌అజయ్, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మనోహరనాయుడు, లక్ష్మయ్య ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎమెస్కో అధినేత డి.విజయకుమార్ సంధానకర్తగా వ్యవహరించారు.

లాభాల ‘బిందు’ సేద్యం

- సాగు సాఫీకి డ్రిప్, స్ప్రింక్లర్లతో ప్రోత్సాహం
- లక్ష్యానికి మించి నమోదైన రిజిస్ట్రేషన్లు
- జిల్లాలో డ్రిప్, స్ప్రింక్లర్ల ఏర్పాటుకు ఇచ్చిన లక్ష్యం: 500 హెక్టార్లు
- ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్: 772 హెక్టార్లు
- పరిపాలనా పరమైన అనుమతులు : 552 హెక్టార్లు
- పరికరాలను అందించిన పొలాలు: 450 హెక్టార్లు



కొల్లిపర గ్రామంలో బోరుకు ఏర్పాటు చేసిన డ్రిప్‌ను పరిశీలిస్తున్న అధికారులు



పెనుమాక గ్రామంలో కూరగాయల సాగుకు ఏర్పాటు చేసిన డ్రిప్

కొరిటిపాడు (గుంటూరు): ప్రతినీటి బొట్టును ఒడిసి పట్టేలా ప్రభుత్వం బిందు, తుంపర సేద్యాన్ని ప్రోత్సహిస్తోంది. ఇందుకోసం సన్న, చిన్నకారు రైతులకు రాయితీలు అందిస్తోంది. ఆసక్తి గల రైతులు తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటూ కల్పించింది. ప్రస్తుతం ఈ ప్రక్రియ గుంటూరు జిల్లాలో ముమ్మరంగా సాగుతోంది. మార్చి చివరి నాటికి లక్ష్యం పూర్తి చేసేలా ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు (ఏపీఎంఐపీ) అధికారులు కృషి చేస్తున్నారు. డ్రిప్, స్ప్రింక్లర్ల ఏర్పాటుతో నీటి వృథాను అరికట్టడంతోపాటు విద్యుత్‌ను పొదుపు చేయవచ్చు. మొక్కకు సరిపడా నీరు అంది పంట దిగుబడి గణనీయంగా పెరుగుతుంది. ఈ విధానం రైతులకు లాభదాయకంగా మారనుంది.

రిజిస్ట్రేషన్లు ముమ్మరం

డ్రిప్పు, స్ప్రింక్లర్ల ఏర్పాటుకు సంబంధించి గుంటూరు జిల్లాలో 500 హెక్టార్లకు మంజూరు చేయాలనేది ఏపీఎంఐపీ లక్ష్యం. ఇందుకోసం ఫిబ్రవరి 6వ తేదీ నాటికి 772 మంది రైతులు 639 హెక్టార్లలో సూక్ష్మ పరికరాల ఏర్పాటుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ లక్ష్యాన్ని మార్చి చివరి నాటికి పూర్తి చేసేలా ఏపీఎంఐపీ అధికారులు కృషి చేస్తున్నారు. జిల్లాలోని కొల్లిపర, మంగళగిరి, తాడేపల్లి, వట్టిచెరుకూరు, ఫిరంగిపురం, కాకుమాను, ప్రత్తిపాడు, పెదనందిపాడు, తుళ్ళూరు, మేడికొండూరు తదితర మండలాల్లోని పలు గ్రామాల్లో 625 మంది రైతులకు 552 హెక్టార్లకు డ్రిప్, స్ప్రింక్లర్ల పరికరాలను మంజూరు చేశారు. ఇందులో ఇప్పటి వరకు 610 మంది రైతులకు 450 హెక్టార్లకు సంబంధించి పరికరాలను అందజేశారు. వాటి ఏర్పాటులో రైతులు, కంపెనీ ప్రతినిధులు బిజీగా ఉన్నారు. గుంటూరు జిల్లాకు సంబంధించి డ్రిప్, స్ప్రింక్లర్ల ఏర్పాటుకు 2022–23 సంవత్సరానికి 18 మండలాలల పరిధిలో 500 హెక్టార్లను టార్గెట్‌గా ఇచ్చారు. ఇప్పటి వరకు 639 హెక్టార్లకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

రాయితీ ఇలా...

బిందు, తుంపర సేద్య పరికరాల కోసం దరఖాస్తు చేసుకునే రైతులకు భూ విస్తీర్ణం మేరకు రాయితీ లభిస్తుంది. డ్రిప్ పరికరాల కోసం దరఖాస్తు చేసుకొన్న చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం సబ్సిడీ ఉంటుంది. అదే విధంగా స్ప్రింక్లర్ల కోసం దరఖాస్తు చేసుకొన్న చిన్న, సన్నకారు రైతులకు 55 శాతం సబ్సిడీతో పరికరాలను అందిస్తారు. సబ్సిడీ పోగా మిగిలిన సొమ్మును రైతులు చెల్లించాల్సి ఉంటుంది. గతంలో డ్రిప్ ఏర్పాటు చేసుకుని ఏడేళ్లు ముగిసిన రైతులు కూడా డ్రిప్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. డ్రిప్, స్ప్రింక్లర్ల పరికరాలను పంపిణీ చేసే ఐదు కంపెనీల్లో రైతులు దేన్నయినా ఎంపిక చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది.

క్షేత్రస్థాయిలో పరిశీలన...

డ్రిప్, స్ప్రింక్లర్ల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు ఎంత భూమి ఉంది. బోరు సౌకర్యం ఉందా.. ఉంటే అందులో ఎంత నీరు వస్తుంది.. రైతు పొలంలో ఎన్ని చెట్లు ఉన్నాయి.. పైపుల ఏర్పాటుకు ఎంత ఖర్చు వస్తుంది.. ఇందులో రైతుకు ఎంత సబ్సిడీ వర్తిస్తుందనే విషయాలను రైతు భరోసా కేంద్రాల ఉద్యాన, వ్యవసాయ శాఖల అసిస్టెంట్స్ (వీహెచ్ఏ, వీఏఏలు), కంపెనీ ప్రతినిధులు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను నమోదు చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు ఇప్పటి వరకు 625 మంది రైతులకు సంబంధించి 552 హెక్టార్లకు అడ్మినిస్ట్రేటివ్ శ్యాంక్షన్ చేయగా ఇందులో 610 మందికి 450 హెక్టార్లకు డ్రిప్, స్ప్రింకర్ల పరికరాలను అందించారు.

అర్హులందరికీ పరికరాలు



డ్రిప్, స్ప్రింక్లర్ల ఏర్పాటుకు సంబంధించి మార్చి చివరి నాటికి లక్ష్యానికి మించి అదనంగా అందించడానికి కృషి చేస్తున్నాం. రైతులు తమ తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో (ఆర్‌బీకే) రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆర్‌బీకే ఇన్‌చార్జులు, కంపెనీ ప్రతినిధుల ద్వారా ప్రాథమిక సర్వే చేయించుకోవాలి. రిజిస్ట్రేషన్ చేసుకున్న అర్హులైన ప్రతి రైతుకు డ్రిప్, స్ప్రింక్లర్లను మంజూరు చేస్తాం. వీటికి వాటికి ఉద్యాన, వ్యవసాయ శాఖల అసిస్టెంట్ల ద్వారా పరికరాలను అందిస్తాం.

–ఎల్.వజ్రశ్రీ, ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్, గుంటూరు జిల్లా

గుణదల మేరీమాత ఉత్సవాలు ఆరంభం



గుణదల(విజయవాడ తూర్పు): గుణదల పుణ్యక్షేత్రంలో మేరీమాత ఉత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసెఫ్ రాజారావు, గోల్డెన్ జుబిలేరియన్ గురువు ఫాదర్ పుతెన్ పుర, పుణ్యక్షేత్ర రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజ్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలు ప్రారంభించారు. బిషప్ గ్రాసి పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై సమిష్టి దివ్యబలి పూజ సమర్పించి భక్తులకు వాక్య సందేశం అందించారు. ఈ సందర్భంగా రజిత జుబిలేరియన్ గురువు పసల థామస్ భక్తులనుద్దేశించి మాట్లాడుతూ దక్షిణ భారత దేశంలో అతి పెద్ద రెండవ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న గుణదల మేరీమాత ఆలయం నూరు వసంతాలకు చేరువకానుందని తెలిపారు. ప్రస్తుతం 99వ ఉత్సవాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మరియతల్లి మహిమ కారణంగానే ఇన్నేళ్లుగా గుణదల ఆధ్యాత్మికంగా వెలుగొందుతుందని వెల్లడించారు. గుణదల మేరీమాత ఉత్సవాలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. దీంతో గుణదల కొండ కిక్కిరిసి పోయింది. తొలుత భక్తులు మరియమాత స్వరూపం వద్దకు చేరుకుని అమ్మను దర్శించుకున్నారు. శిఖరాగ్రాన ఉన్న ఏసుక్రీస్తు శిలువ వరకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆధ్యాత్మిక కార్యక్రమాలు తిలకించారు.

టీడీఎస్‌ను నిర్ణీత గడువులోగా చెల్లించాలి

ఆదాయపు పన్నుశాఖ డెప్యూటీ కమిషనర్ ప్రేమ్‌కుమార్



మాట్లాడుతున్న ఆదాయపు పన్నుశాఖ అధికారులు

నరసరావుపేట: ఉద్యోగుల నుంచి ప్రతి నెలా వసూలు చేసే టీడీఎస్ (టాక్స్ డిడక్షన్ ఎట్ సోర్స్) నిర్ణీత గడువులోగా కేంద్ర ప్రభుత్వానికి చెల్లించాలని ఆదాయపు పన్నుశాఖ డెప్యూటీ కమిషనర్ ప్రేమ్‌కుమార్, ఆదాయపు పన్ను అధికారి ఎస్ జగదీష్ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల డీడీవోలకు టీడీఎస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా టీడీఎస్ చెల్లింపు విధానం, ప్రభుత్వ నిబంధనలు, సెక్షన్లు గురించి వివరించారు. కలెక్టరేట్ ఏవో అనీల్‌కుమార్, డీఆర్వో వినాయకం పాల్గొన్నారు.

SOUTH INDIAN Bank

ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, రీజనల్ ఆఫీస్ : హైదరాబాద్ నం.157/6, మొదటి అంతస్తు, CHAI కాంప్లెక్స్, స్టాఫ్ రోడ్, గుజరాత్ ఎన్‌క్లేవ్, సిఖ్ విలేజ్, డైమండ్ పాయింట్, సికింద్రాబాద్ - 500 009

REF:-RO-HYD/GEN/605/2022-23

అనుబంధం-IV-A (రూల్ 8(6)కు నిబంధనలు చూడండి)

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం అమ్మకం ప్రకటన. సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ బ్రాంచ్‌కు తనఖాపెట్టిన/ చార్జ్‌చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తి ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, రీజనల్ ఆఫీస్, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారిచే 20.07.2018న లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకోబడినది అది రుణగ్రహీత 1) మెసర్స్ నిధితి సొల్యూషన్స్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్, 5-48-10/11, మొదటి అంతస్తు, 4/13 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్-522002, గ్యారంటార్లు: 1) శ్రీ హరికృష్ణన్ రెడ్డి ఎస్, మేనేజింగ్ డైరెక్టర్, మెసర్స్ నిధితి సొల్యూషన్స్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నం.61-9-3/1, కళానగర్, ఎస్టీ లేన్, రామలింగేశ్వర సమీపాన, బ్రహ్మలక్ష్మి, విజయవాడ, పిన్-520013, 2) శ్రీమతి పలనాటి విజయలక్ష్మి, డైరెక్టర్, మెసర్స్ నిధితి సొల్యూషన్స్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నం.61-9-3/1, కళానగర్, ఎస్టీ లేన్, రామలింగేశ్వర సమీపాన, బ్రహ్మలక్ష్మి, విజయవాడ, పిన్-520013, 3) శ్రీమతి శ్యామల రాకేష్ వర్ధన్ రెడ్డి, డైరెక్టర్, మెసర్స్ నిధితి సొల్యూషన్స్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్, 16-11-16/బి/1, శ్రీపురం కాలని, బల్కంపేట దేవాలయం, మైత్రి భవన్, అమీర్‌పేట్, సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్, పిన్-500038 మరియు 4) శ్రీమతి శ్యామల వరలక్ష్మి భర్త విజయభాస్కర రెడ్డి, 2-12-1, చల్లావారి వీధి, పెద పరిమి, తూళ్ళూరు, తాడికొండ, గుంటూరు, పిన్-522236 వారి నుండి ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ గుంటూరుకు బాకీ ఉన్న మొత్తం 07.02.2023 నాటికి రూ.22,32,584.15 (ఇరవైరెండు లక్షల ముప్పైరెండు వేల ఐదువందల ఎనభైనాలుగు రూపాయలు పదిహేను పైసలు మాత్రమే)లను రాబట్టుకునేందుకు సదరు ఆస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ ఆ విధంగానే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన" 18.03.2023న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడినది. అమ్మకానికి ఉన్న ఆస్తి కొరకు రిజర్వు ధర మరియు బయానా దిగువ తెలియజేయబడిన విధంగా ఉంటాయి.

ఆస్తి వివరణ/ ఆస్తి యజమాని పేరు	రిజర్వు ధర/ బయానా(EMD)
శ్రీమతి శ్యామల వరలక్ష్మికి సొంతమైన, గుంటూరు జిల్లా, తాడికొండ, తుళ్ళూరు రెవెన్యూ మండలం, పెద పరిమి గ్రామం, చల్లావారి బజారులోని అసెస్‌మెంట్ నం.362, ఆర్.ఎస్.నం.96/1, బ్లాక్ నం.2, పంచాయితీ వార్డు నం.2 క్రింద కవర్ చేయబడిన డి.నం.2-12 కలిగిన పెంకుటిల్లుతో పాటు 259.20 చ.గజాల విస్తీర్ణం గల భూమి మరియు అందులో చేయబడిన అన్ని ఇతర ఇంప్రూవ్‌మెంట్స్ యావత్తు, తాడికొండ SRO వద్ద నమోదైన గిఫ్ట్ డీడ్ నం.5363/ 2016 తేది 04.08.2016లో మరింత పూర్తిగా వివరించబడింది. సరిహద్దులు: ఉత్తరం: శ్రీ కటికల సుబ్బారెడ్డి ఉమ్మడి గోడ, దక్షిణం: శ్రీ కటికల సుబ్బారెడ్డి, పెద వెంకటారెడ్డి ఆస్తి, తూర్పు: ఉమ్మడి దోవ, పశ్చిమం: శ్రీ అల్లం పిచ్చిరెడ్డి ఖాళీ సైట్.	రిజర్వు ధర: రూ. 18,15,000/- (పద్దెనిమిది లక్షల పదిహేను వేల రూపాయలు మాత్రమే) బయానా: రూ. 1,81,500/- (ఒక లక్ష ఎనభైఒక్క వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)

అమ్మకం తేది మరియు ప్రదేశం: 18.03.2023, మ.12.00 గం., ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచ్, డోర్ నం.4-1-1, వార్డ్ నం.3, గాయత్రి ప్లాజా, కొరిటిపాడు మెయిన్ రోడ్, హరిహర మహల్ ప్రక్కన, చంద్రమౌళి నగర్ PO, గుంటూరు, అరండల్‌పేట్, ఆంధ్రప్రదేశ్, పిన్-522007, మొబైల్ నం: 09154927237, 09000289049, 09349724214, 9000297130

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ వెబ్‌సైట్ అంటే www.southindianbank.com లో పేర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

తేది: 08.02.2023 అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ (చీఫ్ మేనేజర్)

కోటప్పకొండ తిరునాళ్లకు 535 బస్సులు

- నెల్లూరు జోన్ ఈడీ షేక్ ఆదంసాహెబ్
- చార్జీల పెంపు ఆలోచన లేదు
- ఏర్పాట్లపై సమీక్ష



అధికారులతో తిరునాళ్లపై సమీక్ష చేస్తున్న ఈడీ షేక్ ఆదంసాహెబ్

నరసరావుపేట: నరసరావుపేట మండలం కోటప్పకొండలో మహాశివరాత్రిని పురస్కరించుకొని ఈనెల 18వ తేదీన నిర్వహించే మహా తిరునాళ్లకు రాష్ట్రంలోని పలు ప్రదేశాల నుంచి 535 బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ నెల్లూరు జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్ ఆదంసాహెబ్ వెల్లడించారు. గురువారం తిరునాళ్ల ఏర్పాట్లపై స్థానిక డిపోలో అధికారులతో సమీక్ష చేశారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అద్దంకి, చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ, ఒంగోలుతో పాటు అన్నీ ముఖ్యమైన ప్రదేశాల నుంచి జాతరకు బస్సులు నడుపుతున్నామన్నారు. ఐదేళ్ల నుంచి ప్రయాణికుల నుంచి వసూలు చేస్తున్న చార్జీలనే ఈ ఏడాది కూడా అమలు చేస్తున్నామన్నారు. నరసరావుపేట నుంచి కొండకు 185, చిలకలూరిపేట నుంచి 120 బస్సులు, వినుకొండ నుంచి 35, అద్దంకి నుంచి 25, చీరాల, ఒంగోలు నుంచి 45 బస్సులు చొప్పున నడుపుతున్నామన్నారు. ఘాట్‌లో తిప్పేందుకు తిరుమల నుంచి సప్తగిరి బస్సులను ప్రత్యేకంగా తెప్పిస్తున్నామన్నారు. వీఐపీల కోసం 20బస్సులు తిరుగుతాయన్నారు. మొత్తం ఆరు క్యాంపు పాయింట్లు ఏర్పాటు చేశామని, కొండ దిగువన మూడు, కొండపైన ఒకటి, నరసరావుపేట, పురుషోత్తమ పట్టణం వద్ద ఒకటి చొప్పున ఏర్పాటుచేశామన్నారు. ప్రతి క్యాంపునకు ఇద్దరు సీనియర్, ఇద్దరు జూనియర్ అధికారులు, 30మంది బుకింగ్ ఆపరేటర్లు ఉంటారన్నారు. కొండపైన జింకల పార్కు వద్ద బుకింగ్ పాయింట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కండక్టర్లు, డ్రైవర్లు కాకుండా మొత్తం 1500మంది ఉద్యోగులు తిరునాళ్ల కోసం పనిచేస్తారన్నారు. సమావేశంలో ప్రజా రవాణా జిల్లా అధికారి ఎస్.శ్రీనివాసరావు, ఈడీ ఆఫీసు డీఎం శ్రీనివాసరెడ్డి, స్థానిక డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి పాల్గొన్నారు.

కోటప్పకొండకు చార్జీలు ఇలా...

నరసరావుపేట నుంచి	రూ.30
చిలకలూరిపేట నుంచి	రూ.30
వినుకొండ నుంచి	రూ.60
ఒంగోలు నుంచి	రూ.120
అద్దంకి నుంచి	రూ.105
చీరాల నుంచి	రూ.120
కొండ దిగువ భాగం నుంచి ఘాట్ ద్వారా పైకి వెళ్లేందుకు	రూ.25

యువ జంట ఆత్మహత్యాయత్నం

తెనాలిరూరల్: ఎలుకల మందు తిని యువ జంట ఆత్మహత్యాయత్నం చేసింది. భార్య ప్రస్తుతం ఆరు నెలల గర్భవతి. ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలుస్తోంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. నందులపేటకు చెందిన చెన్నంశెట్టి బాలనాగతిరుమలేష్, నవ్యశ్రీలకు ఏడాదిన్నర కిందట వివాహమైంది. హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేసే తిరుమలేష్ వర్క్ ఫ్రం హోం కారణంగా ఇక్కడే ఉంటున్నాడు. గురువారం ఇంట్లో ఎలుకల మందు తిని భార్యాభర్తలిద్దరూ ఆత్మహత్యాయత్నం చేశారు. గమనించిన కుటుంబసభ్యులు తెనాలి జిల్లా వైద్యశాలకు తరలించగా, మెరుగైన వైద్యం కోసం ఆరు నెలల గర్భవతి అయిన నవ్యశ్రీని గుంటూరు సమగ్ర వైద్యశాలకు పంపారు. ఇద్దరి నుంచి పోలీసులు స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మైనర్ బాలిక ఆత్మహత్య

- ప్రేమించిన వ్యక్తి వంచన
- కేసు నమోదు చేసిన దుగ్గిరాల పోలీసులు

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల): దుగ్గిరాల మండలం గొడవర్రు గ్రామంలో ప్రేమించిన ఓ మైనర్ బాలికను మోసం చేయడంతో మనస్తాపం చెందిన ఆ బాలిక ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా గురువారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గొడవర్రుకు చెందిన కణపాల అనీల్ 10వ తరగతి పూర్తి చేసి ఇంటిదగ్గరే ఉంటున్న 17 ఏళ్ల బాలికను ప్రేమిస్తున్నానంటూ వెంటపడ్డాడు. ఇద్దరి మధ్య కొంతకాలంగా ప్రేమ వ్యవహారం కొనసాగుతోంది. వీరిద్దరి ప్రేమ వ్యవహారం ఇరు కుటుంబాలకు తెలిసింది. వారు కూడా పెళ్లి చేయడానికి అంగీకరించారు. ఆ బాలిక వివాహం చేసుకోవాలని ఒత్తిడి తీసుకు వచ్చింది. అనిల్ హైదరాబాద్ వెళ్లిపోయాడు. అతని కుటుంబ పెద్దలను అడిగినా ఎటువంటి సమాధానం లేదు. అనిల్‌కు బుధవారం ఆ బాలిక ఫోన్ చేసి పెళ్లి విషయం ప్రస్తావన తేగానే బాలికను నోటికి వచ్చినట్టు దుర్భాషలాడాడు. పెళ్లి చేసుకోను ఏం చేసుకుంటావో చేసుకో అనడంతో మనస్తాపం చెందిన బాలిక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుంది. సంఘటనపై దుగ్గిరాల ఎస్‌ఐ శ్రీనివాసరెడ్డి కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. హైదరాబాద్‌లో ఉన్న అనీల్‌ను అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు వెళ్లినట్లు ఎస్‌ఐ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించాలి

- జిల్లా కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి
- చేనేత ఉత్పత్తుల ప్రదర్శన ప్రారంభం

నరసరావుపేట: ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి ధరించి చేనేత రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. జిల్లా చేనేత, జౌళిశాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రకాష్‌నగర్‌లోని భువనచంద్ర టౌన్‌హాల్లో ఏర్పాటుచేసిన చేనేత ఉత్పత్తుల ప్రదర్శనను వేర్వేరు సమయాల్లో తిలకించారు. ప్రదర్శనను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేసి తిలకించగా, జిల్లా కలెక్టర్ శివశంకర్ చేనేత ప్రదర్శనను సందర్శించి ఉత్పత్తులను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల తొమ్మిది నుంచి 15వ తేదీ వరకు ఉదయం 10గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రదర్శనలో తెలంగాణ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్ నుంచి ప్రముఖ చేనేత ఉత్పత్తులను 40 స్టాల్స్‌లో ఏర్పాటు చేయటం ద్వారా అమ్మకమునకు ఉంచడం జరిగిందన్నారు. ఈ ప్రదర్శన ద్వారా రూ.50లక్షల నుంచి రూ.75లక్షల వరకు అమ్మకాలు జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తర్వాత చేనేత రంగం కోలుకుందన్నారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు చేనేత కార్మికులకు 50ఏళ్లకే పింఛన్ అమలుచేస్తూ నెలకు రూ.2వేలు చొప్పున ఏడాదికి రూ.24వేలు అందజేస్తున్నారన్నారు. మగ్గాలు నిలబడ్డాయని, పెరుగుతున్నాయని కార్మికులే చెబుతున్నారన్నారు. ఈ ఎగ్జిబిషన్‌ను జిల్లా ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ గాదె సుజాత, చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు వనజ, జెడ్పీటీసీ సభ్యుడు పదముత్తం చిట్టిబాబు, ఎంపీపీ మోరబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.



చేనేత ప్రదర్శనలో వస్త్రాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

విద్యకు మొదటి ప్రాధాన్యం

రెంటచింతల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యతనిస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి, జిల్లా పంచాయతీరాజ్ అధికారి మల్లవరపు విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల(బాలురు) సంక్షేమ వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. వసతిగృహంలో విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను, వారికి వండిన ఆహారాన్ని పరిశీలించి ఇంకా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఒకే గదిలో పడుకోవడం, చదువుకుంటున్నామని, ఆట స్థలం లేకపోవడంతో ఆటలపై దృష్టి పెట్టలేకపోతున్నామని, మెస్ హాల్ లేక ఇబ్బంది పడుతున్నామని విద్యార్థులు ఆయనకు వివరించారు. మీ సమస్యలను కలెక్టర్ లోతేటి శివశంకర్ దృష్టికి తీసుకువెళ్తానన్నారు. తాను మరోసారి ఇక్కడకు వచ్చే సమయంలో కలెక్టర్‌ను తీసుకువస్తానన్నారు. ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను ప్రణాళికాబద్ధంగా చదువుకుని మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. పట్టుదల, కృషి ఉంటే ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. పోటీతత్వాన్ని కలిగి ఉండాలని మహనీయుల జీవిత చరిత్రలను చదవడం వలన మనకు ప్రేరణ కలుగుతుందన్నారు. తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయవద్దన్నారు. విద్య ద్వారా మనకు పెంపొందే విజ్ఞానంతో బంగారు భవిష్యత్ ఉంటుందని విద్యార్థులు మరవకూడదన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ వై.మోహన్, ఈవోపీఆర్డీ రామచంద్రరావు, కార్యదర్శి జి.అనంత కోటేశ్వరరావు, వార్డెన్ నూరెల్లా బేగ్, పీఈటీ సుభాని, ఉపాధ్యాయులున్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి విజయభాస్కర్‌రెడ్డి

నాలెడ్జ్ క్యాపిటల్‌గా రాష్ట్రం

ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి

నరసరావుపేట రూరల్: యువ ఇంజినీర్లలో నైపుణ్యాలను పెంచడం ద్వారా నాలెడ్జ్ కాపిటల్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో హేమచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని రాష్ట్రం ప్రథమంగా అమలు చేస్తుందన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకుని ప్రణాళికబద్ధంగా కృషి చేయడం ద్వారా ఉద్యోగాలు సాధించడం కష్టమేమీ కాదని సూచించారు. కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యాసంవత్సరంలో 930మంది విద్యార్థులు బహుళజాతి కంపెనీల్లో ఉద్యోగాలు సాధించినట్టు తెలిపారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు అకడమిక్ పరంగా సహకరించాలన్నారు. కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్ పెంచుకోవడం ద్వారా ఉద్యోగాలు సాధించవచ్చని తెలిపారు. కళాశాల కార్యదర్శి, పోడా చైర్మన్ మిట్టపల్లి రమేష్‌బాబు, కళాశాల వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసకుమార్, విభాగాధిపతులు డాక్టర్ పొన్నూరి లక్ష్మీ, డాక్టర్ కె.లక్ష్మీనాథ్, డాక్టర్ జేవీకే రత్నంలు తదితరులు పాల్గొన్నారు.



ఫ్రెషర్స్ డే వేడుకల్లో మాట్లాడుతున్న ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి

అంతర రాష్ట్ర దొంగ అరెస్ట్

ఇంకొల్లు(చినగంజాం): ఇంకొల్లు మండలంలో పలు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తిని ఇంకొల్లు పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఇంకొల్లు ఎస్‌ఐ ఎస్‌కే నాయబ్ రసూల్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇంకొల్లు మండలం కొణికి, పావులూరు గ్రామాల్లోని గృహాల్లో దొంగతనానికి పాల్పడిన ప్రకాశం జిల్లా సంతనూతలపాడు మండలం పేర్నమిట్టకు చెందిన తన్నీరు మధుబాబును గురువారం పోలీసులు అరెస్టు చేశారు. 2022 సంవత్సరంలో కొణికి గ్రామంలోని రెండు నివాస గృహాలతో పాటు పావులూరులోని ఒక ఇంట్లో దొంగతనం చేసి బంగారం, నగదును దొంగిలించాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. గురువారం అతడిని అదుపులోకి తీసుకుని విచారించారు. దొంగతనానికి పాల్పడినట్లు అంగీకరించడంతో అతని వద్ద నుంచి సుమారు 15 గ్రాముల బరువుగల 5 జతల బంగారు చెవి దుద్దులు, సుమారు 8 గ్రాముల బరువుగల 4 బంగారు ఉంగరాలు, సుమారు 30 గ్రాముల బరువు గల ఒక జత వెండి కాలి పట్టీలు, రూ.5 వేల నగదు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతని నుంచి 23 గ్రాముల బంగారు ఆభరణాలు, 30 గ్రాముల వెండి పట్టీలు, రూ.5వేల నగదు కలిపి సుమారు రూ.1.25 లక్షల విలువైన వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ రసూల్, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

తప్పిన పెనుప్రమాదం

- డివైడర్‌పై బోల్తాకొట్టి దూసుకెళ్లిన లారీ
- ఐరన్ గ్రిల్స్‌తో సహా విద్యుత్ స్తంభాలు ధ్వంసం

నకరికల్లు: స్థానిక అద్దంకి-నార్కట్‌పల్లి రాష్ట్ర రహదారి డివైడర్‌పై రోడ్డుకు అడ్డంగా లారీ బోల్తాకొట్టింది. డివైడర్‌పై ఉన్న ఐరన్ గ్రిల్స్, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణహాని లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే... పిడుగురాళ్ల వైపు నుంచి టైర్ల లోడుతో నకరికల్లు వైపు వస్తున్న లారీ వై జంక్షన్ వద్ద గురువారం అదుపుతప్పింది. రోడ్డుపై బోల్తాపడి డివైడర్ పైకి అడ్డంగా దూసుకెళ్లింది. డివైడర్‌పై ఉన్న ఐరన్‌గ్రిల్స్, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. అదృష్టవశాత్తూ అదే సమయానికి ఎలాంటి వాహనాలు రాకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. లారీలోని డ్రైవర్‌కు ఎలాంటి ప్రాణహాని సంభవించలేదు. ప్రమాదంతో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు బారులుతీరాయి. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్‌కు క్రమబద్ధీకరించారు. క్రేన్ సహాయంతో లారీని పక్కకు తీయించారు.



అద్దంకి-నార్కట్‌పల్లి రాష్ట్ర రహదారిపై బోల్తా కొట్టిన లారీ

సోలార్ బైక్‌పై సోలోగా

రోజురోజుకు పెరుగుతున్న పెట్రోలు ధరలతో బతుకు 'బండి' నడవడం కాస్తంత కష్టమని భావించిన అతను ప్రత్యామ్నాయ విధానాలపై దృష్టి పెట్టాడు. ఏంచేద్దామంటూ ఆలోచించి పైకి చూడగా సూరీడు చుర్రుమన్నాడు. అప్పుడు అతని బుర్రలో తళుక్కున ఆలోచన మెదిలింది. స్వతహాగా మెకానిక్ కావడంతో ఆలోచన వచ్చిందే తడవు ఆచరణలో చూపాడు.. ఆన్‌లైన్‌లో విడిభాగాలు సేకరించి, సోలార్ శక్తితో నడిచే బైక్‌ను తయారు చేశాడు పిడుగురాళ్లకు చెందిన మస్తాన్‌వలి. పర్యావరణానికి ఎటువంటి హానిచేయని సోలార్ బైక్‌పై పట్టణంలో సోలోగా తిరిగేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు.

- తక్కువ ఖర్చుతో ఎక్కువ దూరం ప్రయాణించే వీలు
- పెట్రోల్ భారం తగ్గించేందుకు ఓ మెకానిక్ వినూత్న ఆలోచన

పిడుగురాళ్ల: పెట్రోల్‌కు ప్రత్యామ్నాయం కోసం పల్నాడు జిల్లా పిడుగురాళ్లకి చెందిన మోటార్ మెకానిక్ షేక్ చిన మస్తాన్‌వలి వినూత్నంగా ఆలోచించాడు. ఎలక్ట్రికల్ బైక్‌కు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసి తక్కువ ఖర్చుతో ఎక్కువ దూరం నడిచేలా తయారు చేశాడు. పిడుగురాళ్లలో 40 ఏళ్లుగా చిన మస్తాన్‌వలి మోటార్ ఎలక్ట్రికల్ వర్క్ చేస్తున్నాడు. తన బైక్‌కి ఎక్కువ పెట్రోల్ ఖర్చు అవుతుండటంతో దాన్ని ఎలా తగ్గించాలో ఆలోచించాడు. ఇప్పుడు ఆధునిక టెక్నాలజీతో తక్కువ ఖర్చుతో ఎక్కువ దూరం నడిచే వాహనం, ఎక్కువ బరువు మోసే వాహనం కూడా అవసరమని గుర్తించి కొమాకీ ద్విచక్ర వాహనానికి సంబంధించిన పనిముట్లను, సోలార్, డిజిటల్ బూస్టర్, బ్యాటరీలను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసి తన బైక్‌కు అమర్చాడు. దీనికి రూ.1.30 లక్షలు ఖర్చు అయినట్లు చెప్పాడు. దీనిపై 300 కిలోల బరువుతో ప్రయాణం చేయవచ్చన్నాడు.



సోలార్ ద్విచక్ర వాహనంపై మెకానిక్ చిన్న మస్తాన్‌వలి

50కి.మీల వేగం.. 100 కి.మీల ప్రయాణం..

ఈ బైక్ సూర్య కిరణాలకు రీచార్జి అవుతుందని, 50 కిలో మీటర్ల వేగంతో 100 కిలో మీటర్లకు పైగానే ప్రయాణించవచ్చు. పగలంతా సోలార్‌తో చార్జ్ అయిన ఈ బైక్‌తో రాత్రి వేళల్లో కూడా ప్రయాణించవచ్చు. సోలార్‌తో పని చేసే సమయంలో 3 గంటలు కరెంట్‌తో రీచార్జ్ చేస్తే ఒక యూనిట్ మాత్రమే కరెంట్ ఖర్చవుతుంది. ఎంత చార్జ్‌తో ఎన్ని కిలో మీటర్లు ప్రయాణించగలదనేది డిజిటల్ మీటర్‌లో కనిపిస్తుంది. వాహనంపైన సోలార్ ప్యానల్ ఏర్పాటు చేయటంతో చూసేందుకు కూడా వినూత్నంగా కనిపిస్తుంది. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు గాలి తగలకుండా ఎదురు ఒక అద్దాన్ని కూడా ఏర్పాటు చేశాడు.

ఖర్చుల భారం తగ్గించేందుకే

నేను వృత్తి రీత్యా ఎక్కువ దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఇప్పుడు ఉన్న పెట్రోల్ ధరలకు కిలోమీటర్‌కు రూ.3 ఖర్చు అవుతుండటంతో వినూత్నంగా ఆలోచించి ఎలక్ట్రికల్ బైక్‌కు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేశా. ఇప్పుడు కిలో మీటర్‌కు రూ.30 నుంచి 40 పైసలు మాత్రమే ఖర్చు అవుతుంది.

– షేక్ చిన మస్తాన్‌వలి

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ ఆంధ్రా,SV యూనివర్సిటీ నుండి ఇంటర్ పాసైన వారు కేసం।రాలలో BSc, BCom, BAలను PG (All) ను ఒకేసం।లో।ఇంటర్, మార్చి 2023కి పొందుటకై, శ్రీ సత్య సూర్య కాలేజ్, గుంటూరు 9348448079

■ 10th, ఇంటర్(ఒకేసం।లో), డిగ్రీ(1-3సం।లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర।శ్రీవెంకటేశ్వర ఇనిస్టిట్యూట్, 2/11 బ్రాడీపేట,Gnt 8008145999

COACHING

■ ఇంగ్లీష్ & GK ఫర్ కానిస్టేబుల్ మెయిన్స్ & MTS 50 మోడల్ టెస్ట్‌లతో పర్ఫెక్ట్ కోచింగ్, 60 రోజుల్లో స్పోకెన్ ఇంగ్లీష్, గ్రామర్ & వొకాబులరీ న్యూ బ్యాచ్ BBC, 5/2, హిమనినగర్, నగరాలు, గుంటూరు. 9182950920

REAL ESTATE

■ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న జిల్లా కేంద్రం నరసరావుపేటలో ఇళ్ళకు అతి సమీపంలో అతితక్కువ ధరకు ఇంటి స్థలాలు లభించును. ✆ 7386948543

SERVICES

■ షేర్ మార్కెట్ & మ్యూచువల్ ఫండ్స్ (బేసిక్స్, ఫండమెంటల్స్ & టెక్నికల్స్) ట్రైనింగ్ కోర్సు (రెగ్యులర్/సండే బ్యాచ్) ఫ్యాకల్టీ బై NSE సర్టిఫైడ్ మార్కెట్ ప్రొఫెషనల్, గుంటూరు. 9885135823

■ వ్యక్తిగత, వ్యాపారం, వ్యవసాయ ఆస్తి, టేక్‌ఓవర్ లోన్, NPA కేసులు తక్కువ సిబిల్ స్కోర్ కూడా రుణానికి వర్తిస్తాయి. సంప్రదించండి: 9463846068

BUSINESS OFFER

■ పెట్టుబడి మీరే పెట్టుకొని ఇంట్లో ఉంటూ కొవ్వొత్తులు, ఫ్లోర్ తుడిచే మాప్స్, పెన్సిల్స్, పేపర్ ప్లేట్స్ తయారు చేసి మాకు ఇవ్వండి వీక్లీ పేమెంట్, ఫోన్ : 9491998566

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థల లో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్, సంప్ర।। 96590 57777

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

■ శ్రీనివాస్ గోల్డ్ కంపెనీ : బంగారం కొనబడును బ్యాంకులు, ముత్తూట్, ఏ ఇతర సంస్థలోనైన వున్న బంగారం విడిపించి ఆ రోజు మార్కెట్ రేటు ప్రకారం కొనబడును. సంప్ర।।9985260234

HEALTH CARE

ఆయుర్వేదం

■ బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర: 9603055647, 7995392747

WANTED

■ గుంటూరు మంగళదాస్‌నగర్ నందు ప్రముఖ ఐస్‌క్రీమ్ పార్లర్‌లో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ అర్జెంటుగా కావలెను. మంచి జీతం 8919667082

■ గుంటూరు సిటీ మార్కెట్ కాకాని రోడ్డు నందు ఉన్న మా సంస్థలో పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Qul:10th,జీతం: 8500+ Incentives 7780651454, 8886438061

■ గుంటూరు, తెనాలి, పొన్నూరు, రేపల్లె, బాపట్ల నరసరావుపేట, చిలకలూరిపేట, ఒంగోలు, అమరావతి బ్యాంకులలో పనిచేయుటకు ఉద్యోగ అవకాశములు గలవు. Q.7th-PG, Sal:18000-35000 7386878373

■ గుంటూరుటౌన్‌లో హోమియో క్లినిక్‌లో ఇంటర్‌తో 30సం।। నిండిన హిందూ స్త్రీలు కావలెను. టైం : 4pm to 9pm జీతం: 10000+ క్యాంప్‌తో 6301245171

■ గుంటూరు పట్టాభిపురం 1వలైనులో ప్రముఖ స్కూల్ నందు క్వాలిఫైడ్ సీనియర్ టీచర్స్ అసిస్టెంట్ టీచర్స్ & PEటీచర్స్ కావలెను. మంచిజీతం 9010108655,9989528111

■ మార్కెటింగ్ రంగంలో మంచి అనుభవం కలిగిన ఇష్టంతో కష్టపడుతూ సంపాదించాలని బి, తపన, ఆరాటం ఉన్న అందమైన యువతులు కావలెను. ఆకర్షణీయమైన జీతం మరియు కమీషన్ ఇవ్వబడును. ఫోన్ : 8885161116

■ గుంటూరు మార్కెట్ సెంటర్‌లోని ప్రముఖ హోల్‌సేల్ ఆయిల్ షాపు వారికి సిస్టమ్ అనుభవం ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ మరియు ఆయిల్ సేల్స్ కొరకు హెల్పర్స్ కావలెను. 9848850111, 9550632228

■ ప్రముఖ స్టార్ హోటల్ గీతా రీజెన్సీ నందు పనిచేయుటకు ఈ క్రింది సిబ్బంది కావలెను. రుబ్బింగ్, స్టోర్ కీపర్స్, ఆల్ రౌండర్స్, పూరీ మాస్టర్, ఆర్డర్ టేకర్స్ (వెజ్ & నాన్‌వెజ్) రెస్టారెంట్ వెయిటర్స్ (వెజ్ & నాన్‌వెజ్) వెంటనే కావలెను. సంప్ర।। హోటల్ గీతా రీజెన్సీ, 4/1, అరండల్‌పేట, గుంటూరు. 9866319730

■ గుంటూరులోని ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ ఆసక్తి కలిగిన యువతీ, యువకులు కావలెను. ఫోన్ : 9553499606

■ Work from Home అంగన్‌వాడీ, డ్వాక్రా, వాలంటీర్లు రిటైర్డ్ ఉద్యోగులకు స్టూడెంట్స్‌కు ప్రాధాన్యత. అధిక జీతం. 2/2 బ్రాడీపేట. 9676123463

■ Wanted a marketing executive (Male) with any degree qualification with good communications skills, Salary negotiable 8099421176

■ ప్రముఖ కంపెనీకి మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్‌టైం 1గం।। పోస్టల్ కవర్స్‌పై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. కాల్/వాట్సప్. 9704987227

■ ప్రముఖ మొబైల్ సంస్థ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, సేల్స్‌ఎగ్జిక్యూటివ్స్ & టెలికాలర్స్, గుంటూరు, తెనాలి, నరసరావుపేట, వినుకొండ, పిడుగురాళ్ళ & సత్తెనపల్లి ఏరియాలలో చేయుటకు అర్జెంటుగా కావలెను 7386866833

■ గుంటూరు బస్టాండ్ ఎదురు ఆఫీస్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Qul: 10th to Degree, Salary: 8,000/- to 10,000/- T: 9.00 AM to 6.00 PM. Ph: 9989398775

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి వద్దగ ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509588

■ సత్తెనపల్లి నందు ప్రముఖ ట్రేడ్స్ కంపెనీలో మరియు ఇంట్లో పనిచేయుటకు నమ్మకమైన భార్యభర్తలు, కారుడ్రైవర్, వ్యాపార అనుభవం కలిగిన గుమాస్తాలు స్త్రీ/పురుషులు కావలెను. 8440248483

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573833520, 9059833520

■ స్టార్ హోటల్ Hyd. లో వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయుటకు బేబి కేర్, ఇంటి / వంటపనికి స్త్రీ/పు, టెలికాలర్స్ కావలెను. జీతం : 16,000/- to 25,000/-, రూం + భో. ఫ్రీ. ఫోన్: 86981 32775, 86998 28228

■ శ్రీకృష్ణ హోంకేర్ (Govt. Reg.) Hyd లో వృద్ధులకు, పేషెంట్లకు సేవచేయుటకు బేబీకేర్, ఇంటి/ వంటపనికి స్త్రీలు/ పు।। కావలెను (ఏజెంట్లకు మంచి కమీషన్) జీ: 15,000-25000/- రూం+భో।। ఫ్రీ. ఫోన్: 9000448989.

■ శ్రీనిధి హోంకేర్ నందు పనిచేయుటకు ఆయాలు, వార్డుబాయ్స్, నర్సులు, బేబీకేర్, ఇంటి/వంట పనికి స్త్రీ/పు. కావలెను. జీ: 14-45000. రూం+మీల్స్ ఫ్రీ. ఫోన్: 9515019928, 7989776351.

■ ప్రముఖ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో పని చేయుటకు కార్గోలోడర్స్, హౌస్‌కీపింగ్, సూపర్ వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ సూపర్ వైజర్స్ అర్జెంటుగా కావలెను.జీతం: 22000 ఆ పైన,రూం+భోజనం ఫ్రీ. ఫోన్ 8886186894

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ J Group కంపెనీ హైదరాబాద్‌లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. Age: 18 to 30, సాలరీ: 14,000/- to 40,000/-+ కమీషన్. Qualification: 10th, Inter, Degree. ఫోన్: 9666688883.

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ. 100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ నెంబర్లలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
97034 67843
97030 13015
92904 02000

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వారాపత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.